


# దృష్టి

**మూలవాక్యము : లూకా 24 : 11** అయితే వారి మాటలు వీరి దృష్టికి వెఱ్ఱిమాటలుగా కనబడెను గనుక వీరు వారి మాటలు నమ్మలేదు.

**యేసు క్రీస్తు పునరుత్థాన సువార్త మొదటిగా వినిన స్త్రీలు ఆ వర్తమానాన్ని పరుగెత్తికొని వెళ్లి శిష్యులకు తెలియపరచి నప్పుడు ఆ మాటలు నమ్మని శిష్యులు ఆ స్త్రీల మాటలను వెఱ్ఱి మాటలుగా ఎంచారు.**

**దృష్టి అంటే చూడటం అని అర్థం. ఏ ఆలోచనతో, ఏ దృక్పదముతో చూస్తున్నాము అనే దానిని కూడా దృష్టి అనే అంటారు.**

**మన దేవుని దృష్టికి ఎవరెవరు ఎలా ఉన్నారో, దేవుడు దేనిని ఎలా చూస్తాడో వాక్యములో చూద్దాం.**

**1. కృప పొందినవాడు : ఆది 6 : 8** అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడాయెను.

**2. యెహోవా దృష్టికి మంచిది : సంఖ్యా 24 : 1** ఇశ్రాయేలీయులను దీవించుట యెహోవా దృష్టికి మంచిదని బిలాము తెలిసికొనినప్పుడు అతడు మునుపటివలె శకునములను చూచుటకు వెళ్లక అరణ్యమువైపు తన ముఖమును త్రిప్పుకొనెను.

**3. ఉత్తమమైనది, యదార్థమైనది : ద్వితీయ 6 : 19** యెహోవా చెప్పిన ప్రకారము నీ పితరులతో ప్రమాణముచేసిన ఆ మంచి దేశములో నీవు ప్రవేశించి దాని స్వాధీన పరచుకొనునట్లును, నీవు యెహోవా దృష్టికి యథార్థమైనదియు ఉత్తమమైనదియు చేయవలెను.

**4. యథార్థుడనైతిని : 2 సమూయేలు 22 : 24** దోషక్రియలు నేను చేయనొల్లకుంటిని ఆయన దృష్టికి యథార్థుడనైతిని.

**1 రాజులు 15 : 4** దావీదు హిత్తీయుడైన ఊరియా సంగతియందు తప్ప జీవిత దినములన్నియు యెహోవా దృష్టికి యథార్థముగా నడుచుకొనుచు, యెహోవా అతనికిచ్చిన ఆజ్ఞలలో దేని విషయమందును తప్పిపోకుండెను గనుక.

**5. యుక్తమైనది : ద్వితీయ 12 : 25,28** నీవు యెహోవా దృష్టికి యుక్తమైనదానిని చేసినందున నీకు నీ తరువాత నీ సంతతివారికి మేలుకలుగునట్లు దాని తినకూడదు.

**6. నీతి : ద్వితీయ 24 : 13** అది నీ దేవుడైన యెహోవా దృష్టికి నీకు నీతి యగును.

**నీతిమంతులు : లూకా 1 : 6** వీరిద్దరు ప్రభువుయొక్క సకలమైన ఆజ్ఞలచొప్పునను న్యాయవిధుల చొప్పునను నిరపరాధులుగా నడుచుకొనుచు దేవుని దృష్టికి నీతిమంతులై యుండిరి.

**హిజ్కియా – నీతిననుసరించెను : 2 రాజులు 18 : 3** తన పితరుడైన దావీదు చేసినట్లు అతడు యెహోవా దృష్టికి పూర్ణముగా నీతిననుసరించెను.

**7. అనుకూలము : న్యాయాధి 18 : 6** ఆ యాజకుడు క్షేమముగా వెళ్లుడి, మీరు చేయబోవు పని యెహోవా దృష్టికి అనుకూలమని వారితో చెప్పెను.

**1 తిమోతి 2 : 2,3** రాజులకొరకును అధికారులందరికొరకును విజ్ఞాపనములును ప్రార్థనలును యాజనలును కృతజ్ఞతాస్తుతులును చేయవలెనని హెచ్చరించుచున్నాను. [3] ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమైనదియునై యున్నది.

**1 రాజులు 22 : 43** అతడు తన తండ్రియైన ఆసాయొక్క మార్గములన్నిటి ననుసరించి, యెహోవా దృష్టికి అనుకూలముగా ప్రవర్తించుచు వచ్చెను. అయితే ఉన్నతస్థలములను తీసివేయ లేదు; ఉన్నత స్థలములలో జనులు

ఇంకను బలులు అర్పించుచు ధూపము వేయుచు నుండిరి.

**మత్తయి 11 : 26** అవును తండ్రీ, ఈలాగు చేయుట నీ దృష్టికి అనుకూలమాయెను.

**8. అల్పము : 2 రాజులు 3 : 17,18** యెహోవా సెలవిచ్చునదేమనగా – గాలియేగాని వర్షమేగాని రాక పోయినను , మీరును మీ మందలును మీ పశువులును త్రాగుటకు ఈ లోయ నీళ్లతో నిండును. 18 ఇది యెహోవా దృష్టికి అల్పమే, ఆయన మోయాబీయులను మీచేతికి అప్పగించును.

**9. విలువగలది : కీర్తనలు 116 : 15** యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువ గలది.

**1 పేతురు 3 : 4** సాధువైనట్టియు, మృదువైనట్టియునైన గుణమను అక్షయాలంకారముగల మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను; అది దేవునిదృష్టికి మిగుల విలువగలది.

**10. పవిత్రములు : సామెతలు 15 : 26** దురాలోచనలు యెహోవాకు హేయములు దయగల మాటలు ఆయన దృష్టికి పవిత్రములు.

**11. ప్రియుడవు : యెషయా 43 : 4** నీవు నా దృష్టికి ప్రియుడవైనందున ఘనుడవైతివి నేను నిన్ను ప్రేమించు చున్నాను గనుక నీకు ప్రతిగా మనుష్యులను అప్పగించుచున్నాను నీ ప్రాణమునకు ప్రతిగా జనములను అప్పగించు చున్నాను.

**12. ఘనుడు : యెషయా 49 : 5** యెహోవా దృష్టికి నేను ఘనుడనైతిని నా దేవుడు నాకు బలమాయెను కాగా తనకు సేవకుడనైయుండి తనయొద్దకు యాకోబును తిరిగి రప్పించుటకు ఇశ్రాయేలు ఆయనయొద్దకు సమకూర్చ బడుటకు నన్ను గర్భమున పుట్టించిన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.

**1 రాజులు 9 : 3** అతనితో ఈలాగు సెలవిచ్చెను – నా సముఖమందు నీవు చేసిన ప్రార్థన విన్నపములను నేను అంగీకరించితిని, నా నామమును అక్కడ సదాకాలము ఉంచుటకు నీవు కట్టించిన యీ మందిరమును పరిశుద్ధపర చియున్నాను; నా దృష్టియు నా మనస్సును ఎల్లప్పుడు అక్కడ ఉండును.

**13. గొప్పవాడు : లూకా 1 : 14** అతడు ప్రభువు దృష్టికి గొప్పవాడై, ద్రాక్షారసమైనను మద్యమైనను త్రాగక, తన తల్లి గర్భమున పుట్టినది మొదలుకొని పరిశుద్ధాత్మతో నిండుకొనిన వాడై, ఇశ్రాయేలీయులలో అనేకులను ప్రభువైన వారి దేవుని వైపునకు త్రిప్పును.

**14. అనుకూలము : మత్తయి 11 : 26** అవును తండ్రీ, ఈలాగు చేయుట నీ దృష్టికి అనుకూలమాయెను.

**15. నిర్దోషి : దాని 6 : 22** నేను నా దేవుని దృష్టికి నిరోషినిగా కనబడితిని గనుక ఆయన తన దూత నంపించి, సింహములు నాకు ఏహానియు చేయకుండ వాటి నోళ్లు మూయించెను. రాజా, నీ దృష్టికి నేను నేరము చేసినవాడను కాను గదా అనెను.

**దేవుని దృష్టికి అనుకూలము కాని అంశాలు :**

**1. యెహోవా దృష్టికి బహు పాపులు : ఆది 13 : 13** సొదొమ మనుష్యులు దుష్టులును, యెహోవా దృష్టికి బహు పాపులునైయుండిరి.

**2. యెహోవా దష్టికి చెడ్డవాడు : ఆది 38 : 7** యూదా జ్యేష్ఠ కుమారుడైన ఏరు యెహోవా దృష్టికి చెడ్డవాడు గనుక యెహోవా అతని చంపెను.

**3. యెహోవా దృష్టికి చెడ్డది : ఆది 38 : 10** అతడు చేసినది యెహోవా దృష్టికి చెడ్డది గనుక ఆయన అతని కూడ చంపెను.

**4. కీడు : 1 సమూయేలు 12 : 17** గోధుమ కోతకాలము ఇదే గదా? మీరు రాజును నిర్ణయింపుమని అడిగినందు చేత యెహోవా దృష్టికి మీరు చేసిన కీడు గొప్పదని మీరు గ్రహించి తెలిసికొనుటకై యెహోవా ఉరుములను వర్షమును పంపునట్లుగా నేను ఆయనను వేడుకొనుచున్నాను.

**అహాబు – యెజెబెలు : 1 రాజులు 21 : 25** తన భార్యయైన యెజెబెలు ప్రేరేపణ చేత యెహోవా దృష్టికి కీడుచేయ తన్నుతాను అమ్ముకొనిన అహాబు వంటి వాడు ఎవ్వడును లేదు.

**5. దుష్కార్యము : 2 సమూయేలు 12 : 9** నీవు యెహోవా మాటను తృణీకరించి ఆయన దృష్టికి చెడుతనము చేసితివేమి? హిత్తీయుడగు ఊరియాను కత్తిచేత చంపించి అతని భార్యను నీకు భార్య యగునట్లుగా నీవు పట్టుకొని యున్నావు; అమ్మోనీయులచేత నీవతని చంపించితివి గదా?

**6. చెడునడత : 1 రాజులు 11 : 6** ఈ ప్రకారము సొలొమోను యెహోవా దృష్టికి చెడు నడత నడచి తన తండ్రియైన దావీదు అనుసరించినట్లు యథార్థహృదయముతో యెహోవాను అనుసరింపలేదు.

**2 దిన 33 : 6** బెన్‌హిన్నోము లోయయందు అతడు తన కుమారులను అగ్నిలోగుండ దాటించి, ముహూర్తములను విచారించుచు, మంత్రములను చిల్లంగితనమును వాడుకచేయు కర్ణపిశాచములతోను సోదెగాండ్రతోను సాంగత్యము చేయుచు, యెహోవా దృష్టికి బహుగా చెడునడత నడచుచు ఆయనకు కోపము పుట్టించెను.

**7. వేషధారి : యోబు 31 : 34** మహా సమూహమునకు భయపడియు కుటుంబముల తిరస్కారమునకు జడిసియు నేను మౌనముగా నుండి ద్వారము దాటి బయలు వెళ్లక రొమ్ములో నా పాపమును కప్పుకొనినయెడల పరముననున్న దేవుని దృష్టికి నేను వేషధారి నవుదును.

**8. వెఱ్ఱితనము : 1 కొరింథీ 3 : 19** ఈ లోక జ్ఞానము దేవుని దృష్టికి వెఱ్ఱితనమే.

**9. అపవిత్రములు : హగ్గయి 2 : 14** అప్పుడు హగ్గయి వారికీలాగు ప్రత్యుత్తరమిచ్చెను – ఈ ప్రజలును ఈ జనులును నా దృష్టికి ఆలాగుననేయున్నారు; వారుచేయు క్రియలన్నియు వారచ్చట అర్పించునవియన్నియు నా దృష్టికి అపవిత్రములు; ఇదే యెహోవా వాక్కు.

**10. అసహ్యము : లూకా 16 : 15** ఆయన – మీరు మనుష్యులయెదుట నీతిమంతులని అనిపించుకొనువారు గాని దేవుడు మీ హృదయములను ఎరుగును. మనుష్యులలో ఘనముగా ఎంచబడునది దేవని దృటికి అసహ్యము.

**మనిషి దృష్టి గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాము :**

**1. సామెతలు 12 : 15** మూఢుని మార్గము వాని దృష్టికి సరియైనది జ్ఞానముగలవాడు ఆలోచన నంగీకరించును.

**2. సామెతలు 16 : 2** ఒకని నడతలన్నియు వాని దృష్టికి నిర్దోషములుగా కనబడును యెహోవా ఆత్మలను పరిశోధించును.

**3. సామెతలు 16 : 25** ఒకని మార్గము వాని దష్టికి యథార్థముగా కనబడును అయినను తుదకు అది మరణమునకు చేరును.

**4. సామెతలు 21 : 2** ఒకడు తనకేర్పరచుకొనిన మార్గము ఎట్టిదైనను తన దృష్టికది న్యాయముగానే అగపడును యెహోవాయే హృదయములను పరిశీలన చేయువాడు.

**5. సామెతలు 26 : 5** వాని మూఢత చొప్పున మూర్ఖునికి ప్రత్యుత్తర మిమ్ము ఆలాగు చేయనియెడల వాడు తన దృష్టికి తాను జ్ఞానిననుకొనును.

**6. సామెతలు 27 : 20** పాతాళమునకును అగాధ కూపమునకును తృప్తి కానేరదు. ఆలాగున నరుల దృష్టి

తృప్తికానేరదు.

**7. సామెతలు 30 : 12** తమ దృష్టికి తాము శుద్ధులై తమ మాలిన్యమునుండి కడుగబడని వారి తరము కలదు.

**దేవుని దృష్టికి, మానవుని దృష్టికి ఉన్న వ్యత్యాసము :**

**కీర్తనలు 90 : 4** నీ దృష్టికి వేయి సంవత్సరములు గతించిన నిన్నటి వలెనున్నవి రాత్రియందలి యొక జాామువలెనునన్నవి.

**2 పేతురు 3 : 8** ప్రియులారా, ఒక సంగతి మరచిపోకుడి. ఏమనగా ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యిసంవత్సర ములవలెను, వెయ్యిసంవత్సరములు ఒక దినమువలెను ఉన్నవి.

**దేవుని దృష్టి ఎవరి మీద ఉంది :**

**1. కీర్తనలు 33 : 19** యెహోవా దృష్టి ఆయనయందు భయభక్తులుగలవారిమీదను ఆయన కృపకొరకు కనిపెట్టువారిమీదను నిలుచుచున్నది.

**2. కీర్తనలు 34 : 15** యెహోవా దృష్టి నీతిమంతులమీద నున్నది. ఆయన చెవులు వారి మొరలకు ఒగ్గియున్నవి. దేవుని దృష్టి ఎవరి యందు ఉన్నది?

**ప్రవక్తల దృష్టి :**

**1. సమూయేలు దృష్టికి ప్రతికూలము : 1 సమూయేలు 8 : 6** మాకు న్యాయము తీర్చుటకై రాజును నియమింపుమని వారు అనిన మాట సమూయేలు దృష్టికి ప్రతికూలముగా ఉండెను గనుక సమూయేలు యెహోవాను ప్రార్థనచేసెను.

**2. ఏలియా దృష్టికి ప్రియమైనది : 2 రాజులు 1 : 13, 14** ఇంకను రాజు ఏబదిమందికి అధిపతియైన యొకనిని వాని ఏబదిమందితోకూడ పంపగా ఏబదిమంది మీద అధిపతియైన ఆ మూడవవాడు వచ్చి ఏలీయా యెదుట మోకాళ్లూని – దైవజనుడా, దయచేసి నా ప్రాణమును నీదాసులైన యీ యేబదిమంది ప్రాణములను నీ దృష్టికి ప్రియమైనవిగా ఉండనిమ్ము. [14] చిత్తగించుము; ఆకాశమునుండి అగ్ని దిగి వెనుకటి పంచదశాధిపతులను ఇద్దరిని వానివాని యేబదిమందితో కూడ దహించెను; అయితే నా ప్రాణము నీ దృష్టికి ప్రియమైనదిగా ఉండనిమ్మని మనవిచేయగా.

**మనము పరిశీలించుకోవలసిన విషయము : అపో 4 : 19** అందుకు పేతురును యోహానును వారినిచేచి – దేవుని మాట వినుటకంటే మీ మాట వినుట దేవుని దష్టికి న్యాయమా? మీరే చెప్పుడి.

**ముగింపు :** ప్రభువు నందు ప్రియమైనవారలారా మనము మన దృష్టికి న్యాయము, నీతి, యధార్థము అనిపించినవి చేయుటకంటే దేవుని దృష్టికి న్యాయము, నీతి, యధార్థము అనిపించినవి చేయుట శ్రేష్ఠము. అలాగే మన దృష్టిలో మనము శుద్ధులము, నీతిమంతులము, జ్ఞానులము అనుకోకుండా దేవుని దృష్టికి శుద్ధులము, నీతిమంతులము, జ్ఞానులముగా జీవించుట ధన్యకరము.

ఆలాంటి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక. ఆమేన్.